రేపు స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి విగ్రహావిష్కరణ

● మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

మక్తల్, ఆగస్టు 24: ఈనెల 26న మక్తల్ ఎమ్మెల్యే స్వర్గీయ చిట్టి నర్సిరెడ్డి జయంతిని పురస్కరించుకొని విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని మక్తల్ పట్టణంలోని ట్యాంక్ బండ్ వద్ద నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడారు. మక్తల్ నియోజకవర్గం రైతాంగానికి సాగునీరు అందించాలన్న సంకల్పంతో అధికారంలో ఉన్నప్పటికీ ప్రభుత్వానికి భీమా ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తులు చేయడంతో పాటు భీమా ప్రాజెక్టు సాధించేంతవరకు పట్టుబట్టిన మహా వ్యక్తి చిట్టెం నర్సిరెడ్డి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ హాజరవుతారన్నారు. విశిష్ట అతిథులుగా నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి హాజరుకానున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని చిట్టెం అభిమానులు భారీ సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

ఆంజనేయ స్వామి జాతరలో మాజీ ఎమ్మెల్యే

భూనీడ్: స్వామి వారి సన్నిధిలో పట్నం నరేందర్‌రెడ్డి

మద్దూర్ (కొత్తపల్లి), ఆగస్టు 24: మద్దూర్ మండల పరిధిలోని గండిహన్మన్, భూనీడ్‌లోని ఆంజనేయ స్వామి జాతర మహోత్సవాలు యేటా శ్రావణమాసం మూడో శనివారం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా కొడంగల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

హాస్టల్‌లో మెనూ పాటించాలి

గండీడ్, ఆగస్టు 24: హాస్టల్ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంపీడీవో దేవన్న తెలిపారు. మండల పరిధిలోని వెన్నాచేడ్ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేశారు. స్టోర్ రూంలో సరుకుల స్టాక్‌ను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు.

హెడ్ క్వార్టర్స్‌ను తనిఖీ చేసిన ఐఎస్‌డబ్ల్యూ డీఎస్పీ

నారాయణపేట, ఆగస్టు 24: పట్టణంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని వివిధ విభాగాలను శనివారం ఐఎస్‌డబ్ల్యూ డీఎస్పీ శ్రీధర్ అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. బాంబు డిస్పోజల్ టీమ్, డాగ్ స్క్వాడ్, పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్స్ నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా నిర్వీర్య పోలీసు బృందాల పనితీరు, జాగిలాల పనితీరు, రికార్డులు, తనిఖీలు చేస్తున్న సమయంలో తీసుకుంటున్న జాగ్రత్తలు, వీఐపీలు, వీవీఐపీల రక్షణకు తీసుకుంటున్న జాగ్రత్తల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్సై శివశంకర్, బీడీ టీం ఇన్‌చార్జి బ్రహ్మానందరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

భార్యను హత్యచేసిన నిందితుడికి రిమాండ్

జడ్చర్ల, ఆగస్టు 24: జడ్చర్ల మండలం కిష్టారం గ్రామానికి చెందిన అనితను దారుణంగా హత్యచేసిన కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ ఆదిరెడ్డి తెలిపారు. ఈనెల 17న కిష్టారానికి నికి చెందిన జంగిరెడ్డి తన భార్య అనితను గొంతు నులిమి, తలపై బండరాయితో మోది హత్యచేసిన విషయం తెలిసిందే. గుర్తు తెలియని వాహనం వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడని తెలిపారు. మృతుడు బాలానగర్‌కు చెందిన ఎడ్ల రవి (35)గా గుర్తించామని, మృతదేహాన్ని శవ పరీక్ష కోసం జడ్చర్ల దవాఖానాకు తరలించినట్లు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బాలానగర్, ఆగస్టు 24: మండల పరిధిలోని పెద్దరేవల్లి వద్ద శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడని ఎస్సై తిరుపాజీ తెలిపారు. జాతీయ రహదారి నుంచి పెద్దరేవల్లి వెళ్లే రహదారిపై నిద్రిస్తున్న వ్యక్తిపై గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడని తెలిపారు. మృతుడు బాలానగర్‌కు చెందిన ఎడ్ల రవి (35)గా గుర్తించామని, మృతదేహాన్ని శవ పరీక్ష కోసం జడ్చర్ల దవాఖానాకు తరలించినట్లు చెప్పారు.

మద్యం దుకాణాల్లో చోరీ

బాలానగర్, ఆగస్టు 24: మండల కేంద్రంలోని మూడు మద్యం దుకాణాల్లో చోరీ జరిగినట్లు ఎస్సై తిరుపాజీ తెలిపారు. శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు స్థానికంగా ఉండే మూడు మద్యం దుకాణాల పైకప్పు రేకులను కట్‌చేసి చోరీకి పాల్పడ్డారు. రూ.12వేలు నగదును ఎత్తుకెళ్లినట్లు ఎస్సై తెలిపారు. ఘటనా స్థలాన్ని క్లూస్‌టీం పోలీసులు పరిశీలించారని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT: MAHABUBNAGAR
O. S. No. 229 OF 2018
Between:
State Bank of India (ADB), Mahabubnagar Branch., Rep. by its Chief Manager ...Plaintiff
AND
G.Anjaneyulu (Died) D-1
L.R's Smt.Venkatamma and others
To, ...Defendants
2) Smt. Venkatamma W/o Late G.Anjaneyulu, age: 55 years,
3) Sekhar S/o Late G.Anjaneyulu, age: 36 years,
4) Srisailam S/o Late G.Anjaneyulu, age: 33 years,
5) Smt.Padma W/o Sekhar, age: 37 years,
All are Occ: Agriculture, R/o Donur Village of Midjil Mandal, Mahabubnagar District. Proposed Respondents/Defendant Nos.2 to 5 impleaded as per I.A.No.469 of 2019, dated 20-01-2020.
Please take notice that the above Plaintiff has filed a suit against you & another for recovery of Rs.4,87,170/- with costs and the said case is posted to for your appearance.
If you fail to appear on 18-09-2024 at 10:30 A.M. in the said Court, you will be set ex-parte and the matter will be decided in your absence.
(BY ORDER OF THE COURT)
V.VIGNANESHWARA SHARMA B.Sc., LL.B.,
Advocate, Office: H.No.7-5-24, Road No.1/B, Venkateshwara Colony, Mahabubnagar. Cell No.9440295065

పోయినది
ఐడి కార్డు పోయినది
సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, ICICI బ్యాంక్ లిమిటెడ్ జారీ చేసిన ID కార్డు నెం. 2435429 కలిగి ఆంజనేయులు ములకలపల్లి యొక్క ఐడి కార్డు 03 జూలై, 2023న పోయినది మరియు/లేదా కనబడుటలేదు. ఎవరికైనా సదరు ఐడి కార్డు దొరికితే మేనేజర్ డెట్ సర్వీసెస్ & మేనేజ్‌మెంట్ గ్రూప్, ICICI బ్యాంక్ లిమిటెడ్, హైదరాబాద్‌కు సదరు ఐడి కార్డును వాపసు చేయాల్సిందిగా కోరడమైనది. అందువలన, సదరు ఐడి కార్డు నెం. 2435429 కలిగిన ఏ అనధీకృత వ్యక్తికి ఏ విధమైన చెల్లింపు చేయరాదని ఇందుమూలముగా ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క వినియోగదారులు అందరికీ తెలియజేయడమైనది. సదరు ఐడి కార్డు కలిగిన ఎవరైనా వ్యక్తికి ఎవరైనా చెల్లింపు చేసినట్లయితే అతని/ఆమె స్వంత వ్యయాలు, నష్టపూలీపై చేసినట్లవుతుందని తదుపరిగా నోటీసు ఇవ్వడమైనది మరియు ఏదైనా అట్టి చెల్లింపు కొరకు ICICI బ్యాంక్ కట్టుబడి ఉండదు మరియు/లేదా బాధ్యత వహించదు.
తేది: 20-08-2024, ప్రదేశం: హైదరాబాద్.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★జడ్చర్ల టౌన్‌లో @ DTCP, RERA అప్రూవ్డ్ వెంచర్‌లో వెంటనే ఇళ్ళు కట్టుకోవడానికి అనువైన ప్లాట్స్, సీసీ రోడ్స్, బ్యాంక్ లోన్‌తో కలవు. 6309977999
NT- 40

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పథ్యారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

FARM PLOTS SALE
★బాలానగర్ జడ్చర్ల బెంగళూరు హైవేకి గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో & యాచారం సాగర్ హైవే గజం: 4,999/- ప్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో ప్లాట్లు కలవు. స్పాట్ రిజి॥ 7780483434.
NT-332573

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఆర్‌వోఆర్ యాక్టు ముసాయిదాపై చర్చావేదిక

● కలెక్టర్ విజయేందిర బోయి

మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఆగస్టు 24: నూతన రెవెన్యూ చట్టం 2024 (ఆర్‌వోఆర్ యాక్టు) ముసాయిదాపై అవగాహన చర్చావేదిక కార్యక్రమాన్ని శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ విజయేందిర బోయి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముసాయిదా చట్టంపై సలహాలు, సూచనలు క్రోడీకరించి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మోహన్‌రావు ప్రతిపాదిత నూతన రెవెన్యూ చట్టం-2024లో పొందుపర్చిన సెక్షన్లు, ఉప సెక్షన్లు, క్లాజులను వివరించారు. అనంతరం విశ్రాంత రెవెన్యూ ఉద్యోగులు, రెవెన్యూ అధికారులు, పౌర సంఘాల ప్రతినిధులు, మేధావులు, ఎన్‌జీవోలు తమ సలహాలు, సూచనలు తెలియజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

సాధికారత కమిటీ ద్వారా పేద ఖైదీలకు సహకారం

జిల్లా సాధికారత కమిటీ ద్వారా పేద ఖైదీలకు సెక్యూరిటీ డిపాజిట్ విషయంలో సహకారం అందిస్తామని కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. శనివారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో జిల్లా సాధికారత కమిటీ మొదటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. బెయిల్ పొంది ష్యూరిటీ, సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించలేని పేద ఖైదీలకు ఆర్థిక సాయం అందించేందుకు జిల్లా స్థాయిలో సాధికారత కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో ఎస్పీ జానకి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, ప్రిన్సిపల్ సీనియర్ జడ్జీ డి.ఇందిర, జిల్లా జైలు సూపరింటెండెంట్ వెంకటేశం పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి

భూత్పూర్, ఆగస్టు 24: మండలంలోని మద్దిగట్లలో మాజీ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి ఇటీవల వివిధ కారణాల చేత మృతిచెందిన పలు కుటుంబాలను పరామర్శించారు. శనివారం గ్రామంలో వారి ఇండ్లకు వెళ్లి ఆర్థిక సాయం అందజేశారు.

జిల్లా వ్యాప్తంగా వైద్య శిబిరాలు

నవాబ్‌పేట, ఆగస్టు 24: ఆయుష్ వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న హోమియోపతి, అల్లోపతి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయుష్ జిల్లా అధికారి డా.సురేశ్‌నాయక్ కోరారు. మండలంలోని ఇప్పటూర్‌లో హోమియో వైద్యశాల ఆవరణలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆయుష్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వృద్ధుల కోసం శిబిరాలు నిర్వహించి మందులు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డా.వనజ, ఫార్మసిస్ట్ గణేశ్, సిబ్బంది శివారెడ్డి, ఉత్తరయ్య, గ్రామ కార్యదర్శి కల్పన, రవికిరణ్, చంద్రయ్య పాల్గొన్నారు.

మెనూప్రకారం భోజనం వడ్డించాలి

నవాబ్‌పేట, ఆగస్టు 24: మెనూప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించాలని ఎంపీడీవో జయరాంనాయక్ పేర్కొన్నారు. మండలంలోని యన్మన్‌గండ్ల ఎస్సీ వసతిగృహాన్ని శనివారం ఉదయం తనిఖీ చేశారు. అల్పాహారాన్ని పరిశీలించారు. హాస్టల్ భవనం పూర్తిగా శిథిలావస్థలో ఉన్నందున కొత్త భవనం మంజూరు కోసం ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పారిజాత, వార్డెన్ నరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం

మక్తల్, ఆగస్టు 24: కనుల పండుగగా నాభిసేలా బొడ్రాయి మొదటి వార్షికోత్సవ కార్యక్రమాన్ని శనివారం పడమటి ఆంజనేయ స్వామి సీతారామ కళ్యాణమండపంలో నిర్వహించారు. శనివారం ఉదయం సీతారాముల కళ్యాణమండపంలో గణపతి పూజ ప్రభాకర పూజ కంకణ బంధనం నిర్వహించి పట్టణంలోని ప్రతిష్టించిన నాలుగు నాభి శిలల బొడ్రాయిలకు అభిషేక కార్యక్రమాలు చేపట్టారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని పూజలు చేశారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

నారాయణపేట టౌన్, ఆగస్టు 24: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎస్సై వెంకటేశ్వర్లు సూచించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం, క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని క్రీడా మైదానంలో నిర్వహించిన శనివారం పాఠశాల, కళాశాల మండల స్థాయి క్రికెట్ పోటీలను ఎస్సై వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నర్సిములు, వ్యాయామ ఉపాధ్యాయులు రమణ, లలిత, నర్వీన్ బేగం, అక్తర్‌పాషా, శ్రీధర్, ధర్మేంద్ర, సురేశ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

మూసాపేటలో 291 దరఖాస్తులు

మూసాపేట, ఆగస్టు 24: మూసాపేట మండల వ్యాప్తంగా రుణమాఫీ కానీ 291మంది రైతులు దరఖాస్తులు చేసినట్లు ఏవో అనిల్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. రేషన్‌కార్డు లేకపోవడం, ఒకే కుటుంబంలో ఇద్దరు, ముగ్గురు రైతులు ఉండడం, పేర్లలో చిన్న చిన్న తప్పిదాలు ఉండడం, ఆధార్‌లో పొరపాట్ల వంటి కారణాలతో రుణమాఫీ చాలామంది రైతులకు కాలేదన్నారు. వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు.

గౌడ్ సంఘం కమిటీ ఎంపిక

మూసాపేట, ఆగస్టు 24: గౌడ సంఘం సభ్యులంతా ఐక్యతతో పోరాటం చేస్తేనే హక్కులు సాధించుకోగలమని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రామన్‌గౌడ్ అన్నారు. శనివారం మూసాపేటలోని సంకల్పసిద్ధి అయ్యప్ప క్షేత్రంలో ఆ సంఘం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ సంఘం నూతన కమిటీని ఎంపిక చేశారు. గౌరవ అధ్యక్షులుగా రామన్‌గౌడ్, అమ్మిక భాస్కర్‌చందర్‌గౌడ్, నల్ల తిరుపతయ్యగౌడ్, వెంకట్రాములుగౌడ్, రవీందర్‌గౌడ్, మండల అధ్యక్షుడిగా మాలేల శశిధర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పటవర్ల రవీందర్‌గౌడ్, గణేశ్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా చంద్రయ్యగౌడ్, రాజేందర్‌గౌడ్, బుచ్చన్నగౌడ్, వేణుగోపాల్‌గౌడ్, కోశాధికారిగా శరత్‌చందర్‌గౌడ్‌తో పాటు, పలువురిని కమిటీ సభ్యులుగా ఎంపిక చేశారు.

నరసింహ స్వామికి పుష్కర స్నానం

మాగనూర్, ఆగస్టు 24: మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో మూడో శనివారం జల్దిబిందె కార్యక్రమాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముడుమాల్‌లోని కృష్ణ నదికి శ్రీలక్ష్మీనరసింహ స్వామిని పల్లకీలో తీసుకెళ్లి పుష్కర స్నానం, ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి నది నీటిని స్వామివారి ఆలయానికి సుమారు వందమంది యువకులు తీసుకువచ్చి దేవాలయాన్ని శుద్ధి చేశారు. మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు గ్రామపెద్దలు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కుటుంబానికి అండగా ఉంటాం

● దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

రవి కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న ఎమ్మెల్యే జీఎంఆర్

మూసాపేట(అడ్డాకుల), ఆగస్టు 24: విద్యుత్ నియంత్రిక వద్ద మరమ్మతు చేస్తూ విద్యుత్ షాక్‌తో మృతి చెందిన మండల కేంద్రంలోని ముగనల శెట్టి రవి కుటుంబానికి అండగా ఉంటామని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన పలువురు నాయకులు కుటుంబ సభ్యుల తరపున పలుదపాలుగా చర్చలు జరిపారు. అందుకు శనివారం సబ్‌స్టేషన్ సిబ్బంది తరపున తక్షణ సాయం కింద రూ.3లక్షలు అందజేశారు. కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటామని సిబ్బంది హామీతో కుటుంబ సభ్యులకు రవి మృతదేహాన్ని అప్పగించారు. అనంతరం పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రభుత్వం తరపున రూ.5లక్షలు అందజేస్తామని, భార్యకు ఔట్‌సోర్సింగ్‌లో ఉద్యోగం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అడ్డాకుల మాజీ జెడ్పీటీసీ నల్లమద్ది రాశేఖర్‌రెడ్డితో పాటు గ్రామానికి చెందిన పలువురు నాయకులు రవి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఉద్యమకారుడికి పరామర్శ

మూసాపేట(అడ్డాకుల), ఆగస్టు 24: తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ జెడ్పీటీసీ కోఆప్షన్ సభ్యుడు పొన్నకల్ మహమూద్‌ను శనివారం అడ్డాకుల మాజీ జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో అడ్డాకుల సింగిల్ విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, రైతుబంధు మాజీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ జయన్నగౌడ్, మాజీ ఎంపీటీసీ రంగన్నగౌడ్, మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు ఖాజాగోరి, మద్ద తిరుపతయ్యయాదవ్, జాజాల రాజేశ్వర్‌రెడ్డి, వెంకట్రాములుగౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహమూద్‌ను పరామర్శిస్తున్న మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి

రిపోర్టర్లపై దాడి: పోలీసులకు ఫిర్యాదు

మిడ్జిల్,ఆగస్టు 24: మండల కేంద్రంలోని ఓ సూపర్ మార్కెట్ యజమాని రిపోర్టర్లపై దాడి చేయడంతో, వారు యజమానిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ వివరాలిలా.. మండల కేంద్రంలోని వ్యాపారులు వ్యాపార సంఘంగా ఏర్పడి కొన్ని నిబంధనలు పెట్టుకున్నారు. దీని ప్రకారం ప్రతినెలా రెండో శనివారం, నాలుగో శనివారం సూపర్ మార్కెట్‌లు మూసి ఉంచాలని నిర్ణయించారు. కాగా రాఘవేందర్ అనే వ్యాపారి మాత్రం ఇవేవీ పట్టించుకోకుండా శనివారం కూడా సూపర్ మార్కెట్ ఓపెన్ చేశాడు. దీంతో యూనియన్‌లోని మిగతా వ్యాపారులు రాఘవేందర్ వద్దకు వెళ్లి నిబంధనలు పాటించాలని మాట్లాడుతుండగా, కోపోద్రిక్తుడైన అతను నా ఇష్టం అంటూ వ్యక్తిగత దూషణకు దిగి హంగామా చేశాడు. అక్కడే ఉన్న ముగ్గురు రిపోర్టర్లు దీన్ని ఫొటోలు, వీడియోలు తీస్తుండగా రాఘవేందర్ ముగ్గురు రిపోర్టర్లు, వ్యాపారులపై ఇనుప రాడ్డుతో దాడి చేశాడు. ఈ ఘటనపై బాధితులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలియడంతో సూపర్ మార్కెట్ యజమాని రాఘవేందర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని మిడ్జిల్ ప్రెస్ క్లబ్ తరపున డిమాండ్ చేశారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మిడ్జిల్, ఆగస్టు 24: కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను తాసీల్దార్ రాజు నాయక్ శనివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్వాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రబ్బాని, మాజీ ఎంపీటీసీ గౌస్, నాయకులు వెంకటయ్య, సాయిలు, మల్లికార్జున్ రెడ్డి, జహంగీర్, శివ ప్రసాద్, విజయ్ కుమార్, ఉస్మాన్, పర్వతాలు, సత్యం గౌడ్, రాజారెడ్డి ఉన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌కు గాయాలు

జడ్చర్ల ఆగస్టు 24: నవాబుపేట మండలంలోని కాకర్‌జాల ఫీల్డ్ అసిస్టెంట్ మహమ్మద్ సిరాజ్ శనివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. ఫీల్డ్ అసిస్టెంట్ సిరాజ్ జిల్లా కేంద్రంలో తన పని ముగించుకుని కాకరజాల గ్రామానికి వెళ్తుండగా కాకర్లపహాడ్ స్టేజీ వద్ద మూలమలుపు వద్ద అదుపు తప్పి తన ద్విచక్ర వాహనంపై నుంచి కిందపడటంతో తలకు బలమైన గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం అతడిని జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించారు.

ఘనంగా ఆది హనుమాన్ రథోత్సవం

మరికల్, ఆగస్టు 24: మండలకేంద్రం శివారులో వెలసిన ఆది హనుమాన్, కాశీవిశ్వేశ్వర స్వామి, కురుమూర్తి స్వామికి శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం స్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు పటాకులు కాలుస్తూ ఆంజనేయస్వామి నామస్మరణ చేస్తూ రథం ముందుకు కదిలింది. అలాగే కాశీవిశ్వేశ్వర స్వామికి పంచామృత అభిషేకం చేశారు. అనంతరం భక్తులకు హనుమాన్‌వాడ రైతు సంఘం అన్నదానం చేసింది. మరికల్ సమీపంలోని కిష్టంపల్లి అంజనేయ స్వామి ఉత్సవాలను గొల్లయాదవులు ఘనంగా జరుపుకున్నారు. జల్దిబిందె సేవతో స్వామి వారిని ఉరేగించారు. మరికల్‌లో పడమటి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆది హనుమాన్ ఆలయం వద్ద కార్యక్రమాల్లో ఆలయ కర్తలు గౌని బాల్‌రెడ్డి, వెంకట్‌రాములు, రాజు, చంద్రారెడ్డి, రాజేశ్, గొల్ల ఆంజనేయులు, రాజు, అర్చకులు వెంకటేశ్వర్లు, జగదీశ్వర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రతిష్ఠాపన వేడుక

నారాయణపేట టౌన్, ఆగస్టు 24: పట్టణంలోని పరిమళాపురంలో వెలసిన షోడశ బాహు లక్ష్మీ నరసింహ స్వామి 101వ ప్రతిష్ఠాపన వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి అభిషేకాలు, పుష్పాలంకరణ, పల్లకీసేవ, మహారథోత్సవం, మహామంగళహారతి, తీర్థప్రసాద వితరణ చేశారు. విద్వాన్ హరీశ్ ఆచార్య భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. కార్యక్రమంలో వార్డుకౌన్సిలర్ మేఘా, ఆలయ అర్చకులు నర్సింహాచారి, విద్వాన్ ప్రహ్లాదాచార్య, రాఘవేంద్రసేవా సమితి సభ్యులు సీతారామారావు, శేషు, నర్సింహ, ప్రకాశ్, రామారావు పాల్గొన్నారు.

మరికల్‌లో రథోత్సవానికి హాజరైన భక్తులు

ధన్వాడలో..

ధన్వాడ, ఆగస్టు 24: శ్రావణమాసం మూడో శనివారం పురస్కరించుకొని ధన్వాడలోని బుడుదుగడ్డ ఆంజనేయస్వామి ఆలయంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి ఆకు పూజ, అభిషేకాలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో రాంచంద్రయ్య, మల్లయ్య, ఉమేశ్‌కుమార్, శ్రీనివాస గౌడ్, కొండారెడ్డి, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా జల్దిబిందె ఊరేగింపు

నారాయణపేటరూరల్, ఆగస్టు 24: పేట మండలంలోని తిర్మలాపూర్‌లోని తిరుమలనాథస్వామి ఆలయంలో శనివారం జల్దిబిందె ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. భక్తులు, గ్రామస్తులు స్వామివారిని దర్శించుకొన్నారు.

స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి

ఆర్టీసీ ఉద్యోగులకు పురస్కారాలు

ఉద్యోగులను అభినందిస్తున్న ఆర్ఎం శ్రీదేవి

మహబూబ్‌నగర్ అర్బన్, ఆగస్టు 24: మహబూబ్‌నగర్ ఆర్టీసీ రీజియన్ పరిధిలో 9 మందికి రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రగతి చక్రం పురస్కారాలు వరించినట్లు ఆర్ఎం శ్రీదేవి తెలిపార